విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 06 డిసెంబరు, 2025 4 పేజీలు

కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే ఉంచాలి

విశాలాంధ్ర - పొదలకూరు కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లా లోనే ఉంచాలని కోరుతూ పొదలకూరు మండల బిజెపి శాఖ శుక్రవారం స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసింది. కండలేరులో లెవెల్,హైలెవల్ సుయిస్‌ల మూలంగా పొదలకూరు మండలంలోని 18 గ్రామాలకు తాగునీరు లభిస్తుందని పేర్కొన్నారు. దాదాపుగా ఈ గ్రామాల రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ మీద ఆధారపడి వున్నారన్నారు.కరువు సమయంలో మాకు త్రాగునీరు కూడా కష్టమవుతుందన్నారు.కండలేరు మట్టికట్ట 11 కీ. మీ. పొదలకూరు మండలంలో వుందన్నారు. విభజనపేరుతో డ్యాంను విభజిస్తే, పొదలకూరు మండలం నీటి కరువును ఎదుర్కోవలసివస్తుందన్నారు. కండలేరు జలాశయం వున్న రావూరు మండలాన్ని, కండ లేరు నీటిని త్రాగునీరుగా వాడుతున్న కలువాయి మండలం, మరియు సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లా లోనే కొనసాగించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు పూల ప్రశాంత్ తో పాటు మండల బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థులది గొప్ప అవినావభావ అనుబంధం : మంత్రి ఆనం

విశాలాంధ్ర-నెల్లూరు: ఆనాటి గురువుల బెత్తం దెబ్బలు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని, దెబ్బలు తిన్న అరచేతులే నేడు ఉన్నత స్థానాల్లో సంతకాలు చేస్తున్నాయని ఆనాటి సంగతులను, గురువుల గొప్పతనాన్ని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి నేటి తరం విద్యార్థులకు వివరించే ప్రయత్నం చేశారు. ఇందుకు చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లి దండ్రులు, ఆత్మీయ సమావేశంలో మంత్రి సోషల్ మీడియాలో ఒక వచ్చిన వీడియోను విద్యార్థులకు విద్యార్థులకు చూపించారు. ఆ వీడియోలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత రంగాల్లో మంచి గుర్తింపు పొందిన వారందరూ, తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలి వద్దకు వచ్చి, ఆమెతో వారి అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం, తాము ఆనాడు తిన్న బెత్తం దెబ్బలను అరచేతులను చూపించి మళ్లీ కొట్టమని అడగడం వంటి మధురమైన దృశ్యాలను విద్యార్థులకు మంత్రి చూపించి, బెత్తం దెబ్బల మాధుర్యాన్ని, గురువులకు, విద్యార్థులకు ఉన్న అవినాభావ అనుబం ధాన్ని నేటితరం విద్యార్థులకు వివరించారు.నేటితరం విద్యార్థులందరూ గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ సత్ప్రవర్తనతో ముందుకు సాగితే విజయాలను అందిపుచ్చుకోవచ్చని, మంచి పౌరులుగా రాణించి సమా జానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా వీడియోను మంత్రి ఆనం విద్యార్థులకు వివరించిన తీరు ప్రతి ఒకరిని ఆలోచింప జేసింది. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు,సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి. సొసైటీ చైర్మన్ బి. వీర రాఘవరెడ్డి,మండల కన్వీనర్ షేక్ సిరాజుద్దీన్, ఆత్మకూర్ ఆర్డీవో మధులత, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో

సిద్ధం చేయాలన్నదిలక్ష్యం:మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలనేదే తన ముఖ్య లక్షమని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు .నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. పాఠశాలలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు భారీగా తరలి వచ్చారు.నగరంలోని ఎం ఎస్ ఎం, ఆర్ ఎస్ ఆర్ వీఆర్ సీ, మూలాపేట గర్ల్స్ హైస్కూల్స్ లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.మాక్ అసెంబ్లీలో ప్రతిభచాటిసీఎం వద్ద ప్రశంసలు పొందిన మల్లెల సంజీవయ్య స్కూల్ విద్యార్థిని హేమ హర్షితను మంత్రి నారాయణ సన్మానించారు. అదేవిధంగా జాతీయ స్థాయి క్రీడా పోటీలకు సెలెక్ట్ అయిన ఆరుమందివిద్యార్థినీ ,విద్యార్థులను కూడా అభినందించారు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మంత్రిని విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.వి ఆర్ సి హైస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు.భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మంత్రి భోజనం చేశారు.. తమతో పాటు కలిసి భోజనం చేసిన మంత్రికి విద్యార్థులు థాంక్యూ సార్ అంటూ స్లోగన్స్ ఇచ్చారు.. సౌకర్యాలు సదుపాయాలతో పాటు విద్యాబోధన బాగుందని

2లో

జిల్లాలోని 2600 పాఠశాలలలో

మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 నిర్వహిస్తున్నాం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ వల్ల పిల్లలు యొక్క అన్ని విధాన ఆక్టివిటీస్ పై అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శుక్రవారం గుడ్లూరు మండలం చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో స్థానిక కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో విద్యా బోధన విధానాన్ని నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాల మరియు పుస్తకాల ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో తరచూ ఒకరితో ఒకరు మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థులు బయట ఒక రకంగా తోటి స్నేహితులతో ఒక రకంగా ఇంట్లో ఒకరకంగా మసులుకుంటారని దాన్ని తరచూ తల్లిదండ్రులు పరిశీలించాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా 17 సంవత్సరాల వయసులో తెలుసుకోవాల్సిన విషయాలన్నీ 10 సంవత్సరాలకే తెలుసుకుంటున్నారని పిల్లలలో చరవాణీ (మొబైల్) ల వాడకం తగ్గించాలని తద్వారా కళ్లపై శ్రమ పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమందిలో మానసిక బత్తిడికిలోనై మంద బుద్ధి ఏర్పడుతుందని దానిని నివారించాలని ఆయన అన్నారు. నేడు జిల్లాలోనివ 2600 పాఠశాలలు 26 కాలేజీలలో ఈ ఆత్మీయ సమావేశంనిర్వహించుకోవడం జరుగుతుందని ఇందులో సుమారుగా 1,77,000 మంది విద్యార్థిని విద్యార్థులు పదివేల మంది దాకా టీచర్లు మరియు ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి తల్లిదండ్రులకు తెలియజేయాలి అన్నారు. కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యా శాఖలో సంస్కరణలు చాలా వచ్చాయని రాష్ట్రస్థాయిలో తల్లికి వందనం ద్వారా పిల్లలను ప్రోత్సహించే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యా సంవత్సరం మొదలవగానే పాఠ్య పుస్తకాలతో పాటు నాణ్యమైన బట్టలు, బూట్లు అందించడం జరుగు తున్నదని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటప్పయ్య మాట్లాడుతూ మెగా పిటిఎం 3.0 ముఖ్య ఉద్దేశం విద్యార్థుల మధ్య సమన్వయం ఏర్పడుట అని గతంలో ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే హెూలీ స్టిక్ కార్డుల వలన విద్యార్థుల ప్రోగ్రెస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుం దన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల ప్రగతి నివేదికను చదివివిని పించారు. పాఠశాలలో ఆరు నుండి పది వరకు క్లాసులు ఐదు సెక్షన్ల ద్వారా నిర్వహిస్తున్నామని మొత్తం 120 మంది దాకా విద్యార్థులు ఉన్నారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని 100 శాతం అమలు చేస్తున్నామని వివరించారు.ఈకార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చిన్న వెంకయ్య,యాదవకార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత రాష్ట్రంగా చేస్తామన్న

హెూం మంత్రి వాగ్దానం మాటలకే పరిమితమా?: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలో గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయడంలో విఫలమైన పాలకులు అధికార యంత్రాంగం అని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా విమర్శించారు సంతపేట సిపిఐ ఆఫీసులో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకర్ల సమాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మున్నా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మన హెూమ్ శాఖ, విద్యాశాఖ మంత్రులు లు ఆంధ్రప్రదేశ్లో గంజాయి లేకుండా నిర్మల్ ఇస్తామని చెప్పి వాగ్దానం చేయడం జరిగింది అయితే ఈరోజు ఆంధ్రప్రదేశ్ గంజా విచ్చలవిడిగా చలామణి అవుతుందని ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో పూర్తికావస్తుంటే దాదాపు 70 పైగా హత్యలు జరిగిన నెంబర్ 1నెల్లూరు జిల్లా నిలిచింది అయితే ఇక్కడ రాజకీయ నాయకులు అండదండలతో గంజాయి అమ్మకాలు పిచ్చలుడిగా సాగుతున్నాయని చెప్పి ఇక్కడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఇటీవల కాలంలో జరిగిన ప్రతి ముద్దాయి వెనకాల ఏదో ఒక రాజకీయ నాయకుడు వాళ్లకు కండువాలు కప్పి రాజకీయ ఆహ్వానం పలకడం సిగ్గుచేటు అని చెప్పారు అదేవిధంగా ఇంకా పోలీస్ వ్యవస్థ నిఘా అసలు ఉందా, లేదా అని ప్రజలకు ఒక అనుమానం ఉంది. నగరంలో ఇటీవల పెంచలయ్యను గంజాయి బ్యాచ్ అతి దారుణంగా హత్య చేస్తే ఈ విషయం జరిగి దాదాపు పదిలో పది రోజులు కావస్తున్న ఇప్పటివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ హెూం మంత్రి కానీ జిల్లాకు చెందిన మంత్రులు కానీ కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించడం ఆ విషయాన్ని ఖండించడం కూడా చేయకపోవడంతో వీరికి అసలు గంజాయిని జిల్లాలోని పూర్తిగా నిర్మూలన చేసి గంజాయి రహిత జిల్లాగా నెల్లూరు జిల్లాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నదా అని రాష్ట్ర మంత్రులను మొన్న సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం దీనిపైన శ్రద్ధ చూపకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరుగుతుందని ఆ పోరాటం వల్ల జరిగేదైనా నష్టం జరిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని మున్నా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు.రేవంత్. మీరాముదిన్. కరిముల్లా బాబయ్య గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు

తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర –రాపూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల అన్నిటిలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ డే 3.0లో భాగంగా రాపూరు ప్రభుత్వ బాలుర పాఠశాల మరియు సి వి కే జూనియర్ కళాశాల నందు నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశానికి రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సత్సం బంధాలు ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే రెండు ముఖ్యమైన శక్తులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులేనని అన్నారు. పిల్లల యొక్క భవిష్యత్తుపై ప్రణాళికను రూపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ పాఠశాలను మా తండ్రి స్వర్గీయ చెన్ను బాలకృష్ణారెడ్డి నిర్మించాడని పాఠశాలలో సమస్యలను, అవసరాలను తీరుస్తామని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. మండల ఉపాధ్యక్షులు మధు నాయుడు,క్లస్టర్ 3 ఇంచార్జి నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, ఎంపీడీఓ భవాని. ఎంఈఓ శ్రీనివాసులు, మండల ప్రధాన కార్య దర్శి ఎంఎంటి మధు రెడ్డి. రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, పాఠశాల చైర్మన్ చింతగుంట సుప్రజ, ఎస్టీ ఎస్సి బిసి మైనారిటీ యునైటె డ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు రాపూరు పంచాయతీ ఏడవ వార్డు నెంబర్ ఆసిఫా, జనసేన వీర మహిళ కస్తూరమ్మ ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో బీద రవిచంద్ర

విశాలాంధ్ర – దగదర్తి : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో భాగంగా మండలంలోని అనంతవరం లైన్స్ నగర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 లో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం అయ్యారు. కూటమి ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో మార్పులపై తల్లిదండ్రులు, విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న విధానాలతో విద్యాప్రమాణాలు పెంచుతున్నారన్నారు. విద్యార్థులు కూడా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్- టీచర్ సమావేశం

విశాలాంధ్ర,-బుచ్చిరెడ్డిపాలెం: మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు మెగా పేరెంట్ టీచర్ సమావేశము జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కౌన్సిలర్ వైష్ణవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు,గుత్తా శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు ఎం వి శేషయ్య, కాసా శ్రీనివాసులు,రామిశెట్టి రమణమ్మదొడ్ల కోదండరామిరెడ్డి తాళ్ల స్వామి సుభాహాని ఎంఈఓ 2 పివి రత్నం సార్ ఎస్ఎంసి చైర్మన్ పూల దివ్యమరియు తల్లిదండ్రులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి జొన్నవాడ కృష్ణమోహన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని వక్తలు తెలియజేశారు.తల్లికి వందనం పేరుతో మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పేరుతో విద్యార్థులకు నగదు మరియు పాఠ్యపుస్తకాలు అందజేస్తుందని తెలిపారు.

వరదలు వస్తే సోమిరెడ్డి పంట పండినట్టే :కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు: వర్షాలు వరదలు వస్తే సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి పంట పండినట్లేనని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న నక్కల కాలువ వరదను పలరాజు గుంట వద్ద నుండి ట్రాక్టర్లు బ్రిడ్జి వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం అక్కడ రైతులతోనూ ఆక్వా రైతులతోనూ జరిగిన నష్టాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. సోమిరెడ్డి 4 గంటలు పని చేసి, గుర్రపుడెక్కను కూడా పూర్తిగా తొలగించకుండా, బిల్లులు భోం చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు రామ సుబ్బారెడ్డి, దువ్వూరు కోదండరామిరెడ్డి, చెంగారెడ్డి, దయాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్ ,పాముల సీనయ్య, మురళీకృష్ణ, సర్పంచులు దువ్వూరు హారిక రెడ్డి, సన్నారెడ్డి హారతి , అన్నా బత్తిన కృష్ణవేణి,ఆలపాక సీనయ్య, ఎంపీటీసీ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, శివ, నవీద్ భాష, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, అగ్ని, సుబ్రహ్మణ్యం, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోతల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం

విశాలాంధ్ర-కందుకూరు : పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి కూలంకషంగా చర్చించారు.పాఠశాలలోని అత్యాధునికమైన స్టెమ్ ల్యాబ్, ఒకేషనల్ ల్యాబ్, అటల్ ల్యాబ్, బయాలజీ ల్యాబ్ పీఎస్ ల్యాబ్‌ల నిర్వహణ, పనితీరును తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. వీటి వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ల్యాబ్‌ల ఎగ్జిబిషన్‌ను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం గురించి ప్రధానోపా ధ్యాయులు తెలియజేశారు.ఎన్సీసీలో విద్యార్థులు చేరడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు ఎన్సిసి ఆఫీసర్ యు సుబ్రమణ్యం తెలియజేశారుతరగతి ఉపాధ్యాయులు తమ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి, విద్యార్థి పురోగతిని తెలిపే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్‌ను చూపించడం ద్వారా విద్యార్థుల పొందిన మార్కులు పాఠశాలకు హాజరైన పని దినములు వారి విద్యాభ్యాసంలో తల్లిదండ్రుల పాత్ర ఆవశ్యకతను తెలియజేశారు. ప్రతిరోజూ విద్యార్థులను బడికి పంపేలా చూడాలని, ఏ రోజు చెప్పిన పాఠ్యాంశాలు ఆ రోజు సాయంత్రమే చదువుకునేలా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థి పురోగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎన్సీసీ విద్యార్థులు పూర్తి సహకారం అందించి, పాఠశాలలో జరిగిన అన్ని కార్యక్రమాలు క్రమశిక్షణతో జరిగేలా తోడ్పడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి , ఫస్ట్ అసిస్టెంట్ ఎం రమణయ్య , స్టాఫ్ సెక్రటరీ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎస్ఎంసీ చైర్మన్ కే నాగలక్ష్మి సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అందరూ పాల్గొన్నారు. చివరగా, కే. రాంబాబు ఓట్ ఆఫ్ థాంక్స్ తెలియజేశారు.

:మంత్రి నారాయణ.....

(మొదటి పేజీ తరువాయి) మంత్రికి చిన్నారులు తెలిపారు.. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు ..తాను ఉపాధ్యాయుడిగానే తన జర్నీప్రారంభించి.. కష్టపడి ఉన్నతస్థాయికి చేరానని తెలిపారు..దేశవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలను విస్తరింప చేశానని..వాటి బాధ్యతలు తన పిల్లలకి అప్పచెప్పానన్నారు .నారాయణలో 6 ,50 ,000 వేల మంది విద్యార్థులు ,50,000 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.. సిటీలోని ప్రభుత్వ పాఠశాలలను అంత ర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలన్నదే తన లక్ష్యం అని తెలిపారు.. అందులో భాగంగానే వీఆర్సీ ని అన్ని హంగులతో ప్రారంభించామన్నారు..యువనేత లోకేష్ సహకారంతో మరో పది హేను హైస్కూల్స్ ని వచ్చే విద్యాసంవత్సరానికి వీఆర్సీ తరహాలో రెడీ చేస్తామన్నారు.50 వేల చదరపు అడుగుల్లో నిర్మాణాలు చేపట్టి నూతన శోభ తెస్తామన్నారు..స్కూల్స్ ని దత్తత తీసుకొనేందుకు ముందుకు వచ్చిన దాతలకు మంత్రి నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈనెల నుంచి పదిహేను హైస్కూల్స్ లో ఫౌండేషన్ కోర్సు ప్రారంభిస్తామన్నారు...నారాయణ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారన్నారు..నారాయణ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తామని..ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు నారాయణ విద్యాసంస్థల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందిని తెలిపారు .ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఫౌండేషన్ కోర్స్ కిసహకరించ చాలన్నారు.మా నాన్న ప్రయివేట్ బస్సు కండక్టర్అనితెలియజేశారు..మా అమ్మ అంతగా చదువుకోలేదని..పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగానానితెలిపారు..పేదరికం ఎదుగుదలకు ఆటంకం కాదన్నారు..బాగా చదువుకొంటే పేదరికాన్ని జయించి ఉన్నతస్థాయికి ఎదగొచ్చన్నారు..సీఎం ప్రవేశ పెట్టిన పి 4 ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రాభివృద్ధితో పాటు నగరాభివృద్ధికి మంత్రి నారాయణ గారు కృషిచేస్తున్నారని పేదపిల్లలకు ఉన్నత విద్య అందించటంపై దృష్టిపెట్టారన్నారు.. నారాయణ విద్యాసంస్థల కంటే గొప్ప ్గా ప్రభుత్వ స్కూల్స్ ని సిద్ధం చేస్తున్నారని..పేదకుటుంబంనుంచి వచ్చి ఉన్నత స్థాయికి ఎదిగానని చెప్పుకొనే గొప్ప వ్యక్తిని తెలిపారు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్మాట్లాడరూ అత్యధిక మెజారిటీతో గెలిపించిన నగర వాసుల అభ్యున్నతికి మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సహకారంతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని తెలిపారు.ముత్తపడ్డ విఆర్సీని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసారని..మరో పదిహేను హై స్కూల్స్ ను విఆర్సీ తరహాలో ఆధునీకరిస్తున్నారని.ఆర్ ఎస్ ఆర్ స్కూల్ ఆధునీకరకు ముందుకొచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేసారు.

నరుకూరు గ్రామంలో ప్రమాదకరంగా 11 కెవి వైర్లు

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు తోటపల్లి గూడూరు మండలంలోని నరుకూరు పంచాయతీలో 11 కేవీ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారిన పట్టించుకోవడంలేదని శుక్రవారం నరుకూర్ సెంటర్లో సిపిఎం నేతలు మారుబోయిన రాజా ఏ ఇ ప్రభుత్వ నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం తెగిన 11 కెవి వైర్లను చూపిస్తూ సబ్ స్టేషన్ లో ఏ ఈ గారికి కంప్లైంట్ చేశామని తెలిపారు. కానీ ఏ ఇ 10 లక్షలు ఖర్చు అవుతుంది అని తెలిపారని చెప్పారు. ప్రజల ప్రాణాలు గాలిలో దీపం లాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలతో ఆట్లాడుకోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు.తక్షణం ప్రభుత్వం స్పందించి కొత్త లైన్లు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

కండలేరు డ్యామ్ ఎమర్జెన్సీ

ఎగ్జిట్ గేట్స్ ను సందర్శించిన మిడతల రమేష్

విశాలాంధ్ర - పొదలకూరు కండలేరు డ్యామ్ లో నీటిమట్టం పెరుగుతూ ఉండడంతో ఎమర్జెన్సీ గేట్ల ద్వారా విడుదల చేసిన నీటిని బిజెపి సమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ శుక్రవారం సందర్శించారు. కండలేరు డ్యామ్ నిర్మాణ సమయంలో ప్రమాద స్థాయిలో నీటి నిల్వలు ఉన్నప్పుడు అత్యవసరంగా నీరు బయటకు వెళ్లే గేట్ల నిర్మాణాన్ని ప్రాజెక్ట్ రిపోర్ట్ లో అధికారులు పొందుపరచలేదు. డ్యాంకు నీటి ఒత్తిడి పెరిగినప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఏర్పాటు చేయాలని బిజెపి ఉద్యమం చేసింది. స్పిల్ వే నిర్మాణం చేసి 12 సంవత్సరాలైనా వరద కాలువను నిర్మాణం ను ప్రభుత్వాలు విస్మరించాయి.అటవీ శాఖ అనుమతులు పొందడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.చెన్నై- బెంగళూరు ఎక్స్ప్రెస్ హైవే పలమనేరు అభయారణ్యంలో ఏడు కిలోమీటర్ల మేర వెళుతుంది. ఏనుగులు స్వేచ్ఛగా తిరిగేందుకు అధునాతన అండర్ పాసులు నిర్మించారు.వేలాదిమంది జనజీవన వ్యవస్థకు అవసరమయ్యే వాగు కాలువ నిర్మాణానికి అటవీశాఖ నుండి అనుమతులు పొందడంలో తెలుగు గంగా అధికారులు విఫలం చెందారని రమేష్ పేర్కొన్నారు. కండలేరు డ్యాం మీద ప్రమాదకరంగా ఒత్తిడి పడకుండా అధికార యంత్రాంగం కృషి అభినందనీయమని రమేష్ తెలిపారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ లు పంపిణీ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీభారత ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి గ్యాస్ఉండాలని భారతదేశంలో ఉజ్వల పథకంతో ఉచిత గ్యాస్ కనెక్షన్లో పంపిణీ చేయడం జరిగినది.అందులో భాగంగా ఈరోజు బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో అర్బన్ ఏరియాలోని రామచంద్రపురం లో మహిళలకు ఉజ్వల పథకంలో ఉచితలో గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో భారతీయ జనత పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, బుచ్చిరెడ్డి పాలెం అర్బన్ లోని తెలుగుదేశం పార్టీ10వ వార్డు ఇన్చార్జి చలంచల సునీల్ కుమార్ భారతీయ జనతా పార్టీ అర్బన్ ప్రధాన కార్యదర్శి, స్థానికులు గోలి సురేంద్ర, నాయకులు ఎర్రగల కోటయ్య, ఎరగల మల్లికార్జున, రవిచంద్ర, హజరత్,రమేష్ మరియు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణా దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతయ్య మాట్లా డుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి యుండాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు క్రమ శిక్షణ కలిగి యుండాలన్నారు. ఈ సంద ర్భంగా కళాశాల ఎదుట ర్యాలీ మరియు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ కో ఆర్డినేటర్ కె.మోహన్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడికి తల్లిదండ్రులకు వారధిగా మెగా పిటియం :సోమిరెడ్డి

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు తోటపల్లి గూడూరు మండలంలోని ఎస్ ఎన్ ఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో శు క్రవారం 3.0 మెగా పిటిఎం కార్యక్రమంలో మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి బిడ్డ బడికి రావాలి బాగా చదువుకొని రాణించాలని ఆకాంక్షిం చారు. గిరిజన చిన్నార్లుల్లో డ్రాప్ అవుట్లు లేకుండా చేసే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. లోకేష్ నాయకత్వంలో విద్యారంగం సమూల మార్పులు చేపడుతున్నామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 22,149 మంది విద్యార్థులకు 6.15 కోట్ల విలువైన విద్య మిషన్ కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా 42.38 కోట్లు జమ చేశామని తెలిపారు.డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పాఠశాల దశ చాలా కీలకమైనదని అన్నారు.చిన్న వయసులో పోషక విలువలతో కూడిన ఆహారం అవసరమని తెలిపారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చిన్న వయసులో మంచి ఆరోగ్యంతో ఉంటే పెద్ద అయినాక బేబీ షుగర్ తదితర వ్యాధులు రావని తెలిపారు. మొబైల్ ఫోన్ కి దూరంగా ఉండాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర,మండల అధ్యక్షుడు కొనతం రఘుబాబు, మండల నాయకులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, మన్నెం జితేంద్ర గౌడ్, వీరబోయిన గంగాధర్,చింత సీతారామయ్య, స్థానిక నేతలు,మండల అధికారులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

మెగా పేరెంట్- టీచర్ 3.0 ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలం నువ్వురుపాడు పంచాయతీ పాత జంగాలపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ ఎం.పీ.పీ పాఠశాల నందు మెగా పేరెంట్స్- టీచర్ మీటింగ్ 3.0 ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశం నందు టిడిపి యువ నాయకులు వీరప్ప రెడ్డి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వీరప్ప రెడ్డి సుదర్శన్ రెడ్డి, షేక్ ఖాజావల్లి,పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-వరికుంటపాడు విరువూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశము ఆహ్లాదకర వాతావరణంలో ప్రధానోపా ధ్యాయులు ఎన్ రామోహనరావు మరియు ఎమ్ఈఓ వరికుంటపాడు వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. తదుపరి ఎస్ ఎమ్ సి చైర్మన్ గడ్డం వెంగళరెడ్డి, వైస్ చైర్మన్ గుబిలి నిర్మల గార్లు రావటం జరిగింది. పై కార్యక్రమంలో ప్రతి తరగతిలో తరగతి ఉపాధ్యాయుడు విద్యార్థుల తల్లి దండ్రులతో ప్రగతి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో దాతలు ఇన్వెటర్ గడ్డం హనుమారెడ్డి, కుర్చీల దాత మాలెం వనజ నాగేశ్వరావు, లైట్ల దాత గుడిమెట్ల రసూల్, బల్లాల దాత మాలెం వంశిధర్ రెడ్డి, సరస్వతి కళావేదిక ను వెల్డింగ్ చేసిన దాతలు గడ్డం సుధాకర్ రెడ్డి, గుడిమెట్ల రసూల్, గడ్డం వెంగళరెడ్డిలు ఉన్నారు. పై కార్యక్రమంలో మాలెం రఘురామిరెడ్డి, గడ్డం హనుమారెడ్డి, మాలెం తిరుపతిరెడ్డి, గుబిలి ప్రవీణ్ జనసేన మండలా ధ్యక్షుడు నాయబ్ రసూల్,బిజెపి నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లి దండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

నిత్యవసర సరుకులు అందజేత

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం పట్టణానికి చెందిన టిడిపి టౌన్ అధ్యక్షుడు గుత్తా శీనయ్య దాతృత్వం చాటుకున్నారు. ఖాజా నగర్ కి చెందినషేక్ బాబు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో స్థానిక టిడిపినాయకుడు వారి సమస్యను టిడిపి టౌన్ అధ్యక్షుడు గుత్తా శీనయ్య దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన నిత్యవసర సరుకులు అందజేశారు.దీంతో ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర:-మనుబోలు: వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మనుబోలు మండలంలోని గురిందపూడి మండల ప్రజా పరిషత్ ప్రాథమికో న్నత పాఠశాలనందు బాల్య వివాహాల అవగాహన పై మడమనూరు సెక్టర్ సూపర్వైజర్ పద్మజ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహాలు చేయకూడదు అని అన్నారు. ఆడపిల్లలని చదవనిద్దాం అది వారి హక్కు అని కిషోర్ బాలికల చేత మరియు తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రామ్మోహన్ రావు, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, తల్లులు ,కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు టెస్ట్ పేపర్లు పంపిణీ

విశాలాంధ్ర- లింగ సముద్రం: యు.టి.ఎఫ్ అకడమిక్ విభాగం ద్వార తయారు చేయబడిన యు.టి.ఎఫ్ టెస్ట్ పేపర్లను మండలంలోని స్థానిక కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పెద్దపవని లోని భలేరావు పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు కల్లూరి ప్రభాకర్, రామిశెట్టి రంగారావు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యు.టి.ఎఫ్ ప్రచురణల విభాగం ముద్రించిన టెస్టు పేపర్లు 10వ తరగతి విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉన్నాయి అన్నారు. బి.జెడ్.పి .హెచ్.ఎస్.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి.వి.ఆర్. మధుసూదన్ రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థి రాంశెట్టి రంగారావు గారికి అభినందనలు తెలియ జేస్తూ విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులు ఎం. ఎం.సుధాకర్ రావు,టి.సుధాకర్ రావు,యు. రవిబాబు, ఎన్.ఇమామ్, శ్రీనివాసులు, తిరుపతయ్య,గనిపినేని రంగవల్లి, బి.శారద,ఎస్.శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెగా పేరెంట్స్ -టీచర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు మండలం లోని అక్కంపేట నారపరెడ్డి సీతారామరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో ప్రధానోపా ధ్యాయులు పెంచలయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నారపరెడ్డి జాంబవతి పాల్గొన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి మా కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ పాఠశాలకు అనుబంధంగా ఉన్నటువంటి ప్రభుత్వ బాలుర హాస్టల్ సదుపాయాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరడ మైనది. పై కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, గంగాధర్ ,శ్రీహరి, వెంకటసుబ్బయ్య, సురేష్ ,రమేష్, సుబ్రహ్మణ్యం, శ్రీదేవి, ప్రసన్న లక్ష్మి ,పిల్లలు, తల్లిదండ్రులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

మనుబోలు హైస్కూల్లో మెగా పేరెంట్ మీటింగ్

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు జిల్లా పరిషత్ హైస్కూల్ లో మెగా పేరెంట్ మీటింగ్ శు క్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. ముఖ్య అతిథిగా జడ్పిటిసి అనితమ్మ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మనుబోలు మండలాన్ని టాపర్గా నిలపాలని కోరారు .ముఖ్యంగా క్రమశిక్షణతో మెలిగి తమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎస్ఎం సి వైస్ చైర్మన్ రమేష్, కోఆప్షన్ సభ్యులు జితేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మొగళ్లూరులో ఘనంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

విశాలాంధ్ర-పొదల కూరు: పొదలకూరు మండలం మొగళ్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. విద్యార్థుల పురోగతితో పాటు, విద్యా ప్రమాణాల గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో చర్చించారు. తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ రిపోర్టులను చూపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొదల కూరు పిఎసిఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి మాట్లాడు తూ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల లక్ష్మి, హెడ్మాస్టర్ పఠాన్ అల్తాఫ్, ఎస్ఎంసి చైర్మన్ పలుకూరు శ్రీనివాసులు రెడ్డి, గూడూరు డివిజన్ గౌడ, కల్లు గీత కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. ధనుంజయ గౌడ్, గ్రామ టిడిపి నాయకులు మలిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరసన తెలిపిన అయ్యప్ప స్వాములు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని అయ్యప్ప స్వాముల శుక్రవారం వెంకటరెడ్డి పల్లి జాతీయ రహదారి 565 కూడలి వద్ద నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కలువాయి నుండి 70 కిలోమీటర్ల దూరంలో వున్న నెల్లూరు ను కాదని 150 కిలోమీటర్ల దూరంలో వున్న తిరుపతి జిల్లాలో కలపడం కలువాయి మండల ప్రజలకు అన్యాయం చేయటం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మండలంలో ని అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ప్రింటర్ బహుకరణ

విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు పట్టణం లోని డిఎన్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు శుక్రవారం హైదరాబాదులో స్థిరపడిన ఈ పాఠశాల పూర్వ విద్యార్థి ఇరుగంటి శ్రీనివాస ప్రసాద్ ప్రింటర్‌ను బహుకరించారు. ఈ పాఠశాలలో జరుగుతున్న మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సిహెచ్ సురేష్ కు దాత మేనమామ అయిన రిటైర్డ్ టీచర్ ఉప్పల రాధాకృష్ణయ్య ఈ ప్రింటర్‌ను అందజేశారు దాత శ్రీనివాస ప్రసాద్ ఈ పాఠశాలలో 1983 – 84 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశాడని చెప్పారు. తాను చదివిన పాఠశాలకు ఏదైనా మంచి చేయాలని ఉద్దేశంతో ప్రింటర్‌ను బహుకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాధాకృష్ణయ్యను హెడ్మాస్టర్ సురేష్‌తో కలిసి ఉపాధ్యాయులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి వాసు, విద్యా కమిటీ చైర్మన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడీఓ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కలువాయి : గ్రామ వార్డు సచివాలయాల డిప్యూటీ ఎంపిడీఓ గా ఎం బ్రహ్మానంద రెడ్డి శుక్రవారం బాధ్యతలును చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి నుండి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రమోషన్లలో కలువాయి మండలమునకు కేటాయించినారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శైలజ, సీనియర్,జూనియర్ సహాయకులు యం. రమేష్ బాబు, కేవీ శ్రీనివాస్ ఉన్నారు.

నెల్లూరులో ఇన్‌క్లూజివ్ స్పోర్ట్స్ అకాడమీ

విశాలాంధ్ర-ముత్తుకూరు నెల్లూరులో ఇంక్లూజివ్ స్పోర్ట్స్ అకాడమీ స్థాపనకై ఎన్ ఐ ఈ పి ఐ డి తో తో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ భాగస్వామ్యం! చేసుకుందని ప్రాజెక్ట్ సి ఇ ఓ. జన్మే జయ మహా పాత్ర తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ నుంచి సి ఎస్ ఆర్ నిధులు ఖర్చు చేయనున్నట్టు ఆయన తెలిపారు. భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసెబిలిటీస్ (ఎన్ఐపిఐ డి) తో అవగాహన ఒప్పందం (యం. ఓ యు) కుదుర్చుకున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ప్రజల సంక్షేమం కోసం ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది అని అన్నారు.ఈ భాగస్వామ్యం ద్వారా దివ్యాంగజనుల కోసం క్రీడలను ప్రోత్సహించడం, వారు తమ పూర్తి సామర్థ్యాన్ని ఆవిష్కరించుకునే అవకాశాలను పెంపొందించడం లక్ష్యం అని తెలిపారు.ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన కార్యకలాపాల పరిధిలోని సామాజికంగా వెనుకబడిన వర్గాల సాధికారత, సామాజిక మార్పు, సమగ్ర అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు నిరంతరం కట్టుబడి ఉందన్నారు.

చదువు మనిషిని జీవితంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది

- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - దగదర్తి : చదువు మనిషిని జీవితంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తు దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పీటీఎం 3.0 లో భాగంగా అల్లూరు మండలం నార్త్ మోపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుతో మాట్లాడి సమస్యలు, పాఠశాల ప్రగతి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా పీటీఎం కార్యక్రమం ద్వారా విద్యార్థుల చదువు, ప్రగతి, భవిష్యత్ దిశగా పాఠశాలలు, తల్లిదండ్రులు, ప్రభుత్వం సమిష్టిగా పనిచేస్తున్నాయని తెలిపారు. తాను ఉపాధ్యాయుడిగానే జీవిత ప్రయాణం ప్రారంభించి కష్టంతో ఉన్నత స్థాయికి చేరుకున్నానని గుర్తుచేశారు. మంత్రి నారా లోకేష్ తీసుకొస్తున్న విద్యా విధాన సంస్కరణలు రాష్ట్ర విద్యారంగానికి విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పి4 పథకం ద్వారా పేద కుటుంబాల విద్య, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులు స్వయం కృషి, క్రమశిక్షణ, కట్టుదిట్టమైన విద్యతో భవిష్యత్తు నిర్మించుకోవాలంటూ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో మంత్రి ఆనం

విశాలాంధ్ర-నెల్లూరు: చేజర్లలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన లెర్నింగ్ టూల్స్, లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరీక్షించిన సందర్భంగా నారా లోకేష్ నేతృత్వంలో విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ సంస్కరణల్ని కొనియాడిన మంత్రి ఆనం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి, వారి తల్లితండ్రులతో మాట్లాడారు అలాగే విద్యతో పాటు విద్యార్థుల లోని ఉన్న నైపుణ్యాలను పెంచే దిశగా ఉపాధ్యాయులూ పనిచేయాలన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని మండలం ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్ నేత దొడ్ల కోదండరామిరెడ్డి పాల్గొని తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులకు విద్య సామాగ్రి, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. సందర్భంగా పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శారద, ఏ.ఎన్.ఎం పద్మావతి, ఆశా వర్కర్ నాగేశ్వరి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మీరే రేపటి భారతదేశ భవిష్యత్తు: తహశీల్దార్

విశాలాంధ్ర -ఉలవపాడు: భీమవరం పాఠశాల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రత్యేక పరిశీలకులుగా ఉలవపాడు మండల తహసిల్దార్ మరియు మండల మేజిస్ట్రేట్ టి శ్రీనివాసరావు ముందుగా పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఇంచార్జి హెచ్ఎం ఎస్ శివరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో పేరెంట్స్ కమిటీ వాయిస్ ఛైర్మన్ మంజుల కమిటీ సభ్యులు వెంకట్రామరాజు వినోదిని వరలక్ష్మి రాధా పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. తాసిల్దార్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వము అందించే సహకారంతో మీ జీవితాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు తల్లిదండ్రుల ముఖాలలో సంతోషాన్ని చూడాలని ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు డి అంకయ్య, వి శ్రీధర్, మస్తాన్ వలి, చిట్టిబాబు, హేమలత మేడం, సుబ్బారావు సిబ్బంది హనుమంతరావు, భాస్కర్ లు ఈ కార్యక్రమంను పర్యవేక్షించారు.

మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం వలేటివారిపాలెం మండలంలోని చుండి గ్రామంలోని ఎంపీపీ స్కూల్ నందు శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ప్రధానోపాధ్యాయులు సోమినేని రవిచంద్రబాబు అధ్యక్షతన అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, పాఠశాలవిద్యాకమిటి చైర్మన్ బొమ్మినేని అంకయ్య, మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, చొప్పర బ్రహ్మయ్య, చొప్పర రాఘవులు, కామినేని వీరయ్య, రాజ్యలక్ష్మి, ఎస్ కే ఖయూమ్, ఉపాధ్యాయులుఎన్. రమణయ్య,సీ హెచ్. మాదవీ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దీవెనలతో విద్యార్థులు విద్యాభివృద్ధి సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో, సామర్థ్యాలతో కూడిన విద్యాబాధన, మరియు తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం, పాఠ్య పుస్తకాలు, ఉచితంగా అందుతాయని తెలిపారు.ఈ సందర్భంగా హోలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డు ల గురించి,అసెస్ మెంట్ బుక్ లెట్ ల గురించి,ఈ ఎల్ ఎన్ బేస్ లైన్ గురించి,లీప్ యాప్ గురించి,తల్లికి వందనం తదితర విషయాలు గురించి వివరించారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్మశానాన్ని ఆక్రమించారు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని వల్లూరు పంచాయతీలోని చుట్టుగుంట, పచ్చి కాయల మిట్ట గ్రామాలకు చెందిన స్మశాన స్థలాన్ని పక్కనే పొలం ఉన్న రైతు ఆక్రమించుకుంటున్నాడని వైసిపి నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన స్మశాన స్థలాన్ని విలేకరులకు చూపిస్తూ గతంలో కోర్టు కూడా గ్రామస్తుల స్మశానానికి ఆ స్థలాన్ని ఇస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ఆ స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ కూడా వేయించామని అప్పటి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వేసిన శిలాఫలకాన్ని సైతం పగులుగొట్టేసారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై తాము మండల స్థాయి అధికారులతో కూడా చర్చిస్తామని స్మశాన స్థలాన్ని ఆక్రమించకుండా అడ్డుకోవాలని ఆయన కోరారు.

మెగా పేరెంట్- టీచర్ 3.0 సమావేశంలో చైర్పర్సన్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని డి ఎల్ ఎన్ ఆర్ హై స్కూల్ మరియు గర్ల్స్ హైస్కూల్ నందు నిర్వహించినటువంటి మెగా పేరెంట్-టీచర్ 3.0 మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ పిల్లలందరూ ప్రతిరోజు కూడా స్కూల్ కి హాజరు అవ్వాలని, బాగా చదువుకొని,మంచి ఉద్యోగం సంపాదించి, ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు,మంచి పేరు తీసుకొని రావాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,సాయంత్రం స్కూలు అయ్యాక పిల్లలు ఇంటికి వచ్చాక వాళ్లతో ఈరోజు స్కూల్లో ఏమి జరిగింది,ఉపాధ్యాయులు ఏం చెప్పారు, మీకు ఏమైనా స్కూల్లో సమస్యలు ఉంటే మీ యొక్క ఉపాధ్యాయులకు తెలియజేయాలని, చైర్ పర్సన్ పిల్లలు యొక్క తల్లిదండ్రులకు తెలియజేశారు. కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా విపిఆర్ అభిమానులు కోవూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ కూడా పదవ తరగతి పరీక్ష ఫీజును కట్టడం జరిగిందని, దానికి విపిఆర్ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు చైర్ పర్సన్.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు డీఎల్ఎన్ ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆర్ రాఘవయ్య, ఎస్సీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ చందన , డి ఎల్ ఎన్ ఆర్ హై స్కూల్ హెడ్ మాస్టర్ పెంచలయ్య, గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ సుజాత, ఎంపీడీ వో రంతుల్లా, ఎంఈఓ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు..

పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ డే

విశాలాంధ్ర -మర్రిపాడుం: మండలంలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమం పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా పేరెంట్స్ డే 3.0 (తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం) కార్యక్రమంలో భాగంగా కస్తూర్బా గాంధీ కళాశాలలో, బాలు పల్లి ప్రాథమిక పాఠశాలలో ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగేశ్వరప్రసాద్ విద్యాధికారులు ధనలక్ష్మి, తిరుపతయ్య ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత, మర్రిపాడు పంచాయతీ సర్పంచ్ ఎస్ కే బిబిజాన్,మర్రి పాడు మండల టీడీపీ మాజీ కన్వీనర్ శాఖమూరి నారాయణ, మర్రిపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు రాటకొండ వెంకటసుబ్బయ్య, కస్తూర్బా గాంధీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సహాయం

విశాలాంధ్ర - దగదర్తి : అల్లూరు మండలం సింగపేట చెలిక సంఘానికి చెందిన ఏకుల చిన చెంచయ్య, వెంకమ్మ దంపతుల ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురైంది. అసోసియేషన్ ఫర్ ది రూరల్ డెవలప్మెంట్ (ఏఆర్ డి) సంస్థ వ్యవస్థాపకులు బషీర్ సూచన మేరకు వారికి రెడ్ క్రాస్ తక్షణ సహాయం అందజేశారు. నూతన దుస్తులు, దుప్పట్లు, వంటపాత్రల సెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్, రెడ్ క్రాస్ బాధ్యులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, బెజవాడ ప్రసన్నకుమార్, బియస్ ప్రసాద్ పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ

విశాలాంధ్ర -వరికుంటపాడు విరువూరు నాయకుడి గుడి దగ్గర రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయల పాలవటం జరిగింది పామూరు నుండి అర్లపాడియ వెళుతున్న ఇద్దరు వెళ్ళుతున్నారు ఇంకోబైకు విరువూరు నుండి పామూరు వస్తున్న నెంబర్ గల బైక్ మీద వ్యక్తి కృష్ణ నాగేశ్వరావు తీవ్ర గాయలు అయినాయి.